ప్రజాశక్తి

మంగళవారం 4 జులై 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

డాక్టర్ వేధింపులు..ఏఎన్ఎం ఆత్మహత్యాయత్నం 3లో

ఆగని రచ్చ

- వరికూటి గ్రూపు దాడిని ఖండిస్తూ వెంకయ్య అనుచరుడి దీక్ష
- అడ్డుకొనేందుకు అశోక్‌బాబు గ్రూపు యత్నం
- రంగంలోకి దిగిన పోలీసులు
- ఎస్‌పిని కలిసిన మాదాసి వెంకయ్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైసిపిలోని రెండు గ్రూపుల మధ్య రేగిన చిచ్చు ఇంకా ఆరలేదు. టంగుటూరులో వైసిపి కొండపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు గ్రూపు వాళ్లు మాదాసి వెంకయ్య గ్రూపుపై ఆదివారం దాడికి చేసిన నేపథ్యంలో గాయపడిన కుంచాల సాయి కందు కూరు రోడ్డులోని వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద సోమవారం నిరాహార దీక్షకు కూర్చున్నారు. ముందుగా సాయి తండ్రి, వైసీపీ నాయకుడు కుంచాల రవి అక్కడికి వచ్చి ఏర్పాట్లు చేస్తున్న సమయంలో వైసిపి కొండపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు అనుచరులు అక్కడకు చేరుకున్నారు. విగ్రహాల వద్ద దీక్షలు ఎలా చేస్తారంటూ ప్రశ్నించారు. దీంతో రెండు గ్రూపుల మధ్య వాగ్వివాదం జరిగింది. విషయం తెలుసుకున్న సీఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్సైలు టి.శ్రీరామ్, షేక్.ఖాదర్‌బాషా, శ్రీనివాసరావు లతో పాటు స్పెషల్ పార్టీ పోలీసులు రంగంలోకి దిగారు. రెండు గ్రూపుల వారిని చెదరగొట్టారు. తర్వాత కుంచాల సాయి వచ్చి వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద కూర్చున్నారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని అనుమతులు లేకుం డా ఎలా దీక్ష చేస్తారని, సమస్య ఉంటే ఫిర్యాదు చేయాలి తప్ప దీక్షలకు అనుమతులు లేవని సూచించారు. అక్కడకు చేరు కున్న సాయికి సంబంధించిన నాయ కులు బూర్సు ప్రసాదు, చుక్కా కిరణ్ కుమార్, చొప్పర వెంకన్న,

2లో

వైఎస్ఆర్ విగ్రహం వద్ద దీక్ష చేస్తున్న దృశ్యం

వైసిపి కార్యకర్తలతో మాట్లాడుతున్న పోలీసులు

ఆగని రచ్చ

(మొదటిపేజీ తరువాయి)

షేక్.హుబే దుల్లా మాట్లాడుతూ.. దాడులు చేస్తే భయపడతామని ఇలా బెదిరిస్తున్నా రని, అతనికి ఏదైనా జరిగితే ఎవరు కాపాడతారని పోలీసులతో వాదనకు దిగారు. డాక్టర్‌గా ఉన్న బత్తుల అశోక్ కుమార్‌రెడ్డిపై దాడి జరిగితేనే పట్టించుకునే నాథుడు లేడన్నారు. బీసీలపైన దాడులు జరిగితే ఎవరూ పట్టించుకోరని, దీక్షలు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. టెంట్ కూడా ఇవ్వకుండా బెదిరింపులకు దిగుతున్నారని చెప్పడంతో.. సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్సై టి.శ్రీరాము బెదిరించిన వారిపై ఫిర్యాదు చేయాలని సూచించడంతో వాళ్లు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, రాష్ట్ర వైసీపీ వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నేతలు ఎస్పీ మల్లికాగార్గ్‌ను కలిసి కొండేపి నియోజకవర్గంలో జరుగుతున్న దాడులపై ఫిర్యాదు చేశారు. దాడులు వెనక ఉన్న వారు ఎవరనేది తేల్చాలని కోరారు. కొండపి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు.

అవగాహన ర్యాలీ

టంగుటూరు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని గ్రామ సర్పంచి పసుమర్తి ఈశ్వరమ్మ, వైసిపి నాయకులు ఉప్పలపాటి రామరాజు, ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు.మండల పరిధిలోని కందులూరు గ్రామంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మన్నం వెంకయ్య, ఉప్పలపాటి సత్యనారాయణ రాజు, రామిశెట్టి దాసయ్య, పసుమర్తి ఆనంద్, పసుమర్తి రాజేష్, పాఠశాల హెచ్ఎం శ్రావణ్ కుమార్, ఉపాధ్యాయులు రాధికారాణి, కెవి.నరేంద్ర కుమార్, వెంకటేశ్వర్లు, వసుంధర, సుభాషిణి పాల్గొన్నారు.

శ్రీరంగనాయక స్వామికి అభినందనలు

హనుమంతునిపాడు : గొర్రెల పెంపకం దారుల సొసైటీ జిల్లా త్రీమాన్ కమిటీ మెంబర్‌గా కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండలం పెరుగుపల్లి గ్రామానికి చెందిన శ్రీరంగనాయకస్వామి నియమితులయ్యారు. ఈ సందర్భంగా శ్రీరంగనాయక స్వామికి పలువురు అభినందనలు తెలిపారు.

మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

సిఎం జగన్ ఉద్దేశం ఒకటి..

మీరు చేస్తుంది మరొకటి

జగనన్న సురక్ష నిర్వహణ పట్ల అశోక్‌బాబు ఆగ్రహం

ప్రజాశక్తి-శింగరాయకొండ

జగనన్న సురక్ష పథకం నిర్వహణపై వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు మండిపడ్డారు. మూలగుంటపాడు సచివాలయం, శింగరాయకొండ-3 సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరికూటి అశోక్‌బాబు పాల్గొన్నారు. అధికారులతో సమీక్ష నిర్వహించారు. జగనన్న సురక్ష పథకం ద్వారా ఏడు రకాల సేవలు అందించాలని ముఖ్యమంత్రి చెబుతున్నట్లు తెలిపారు. అయితే వాలంటీర్లు కార్యక్రమానికి పూర్తి స్థాయిలో హాజరు కాకుండా పథకం గురించి ప్రజలకు వివరించకుండా. పట్టించు కోవటం లేదన్నారు. దీనిపై అధికారులు మరోసారి ఇంటింటికీ వెళ్లి సర్వే చేయాలన్నారు. పొన్నలూరు మండలంలో సురక్ష కార్యక్రమం చాలా బాగా జరుగుతుందన్నారు. ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా కార్యక్రమాన్ని ప్రవేశ పెడితే వారికి తెలియకుండా చేయటం ఏమిటన్నాడు. నాయకులు కూడా సీరియస్‌గా తీసుకొని పని చేయాలన్నారు. రేషన్ కార్డులో మార్పుల కోసం ప్రజలు కోరుతుంటే వాలంటీర్లు, సచివాలయ అధికారులు పట్టించుకోక పోవడం కరెక్ట్ కాదన్నారు. లబ్ధిదారులు సేవలు అన్ని వినియోగించుకునే విధంగా చూడాలన్నారు. వాలంటీర్లు మరోసారి ఇంటింటికీ తిరిగి సమస్యలు గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఉష, ఎంపిడిఒ షేక్ జమీ ఉల్లా , మూలగుంటపాడు సర్పంచి డాక్టర్ బత్తుల శివరామిరెడ్డి, వైస్‌ఎంపిపి సామంతుల రవికుమార్ రెడ్డి, జెఎసి మండల కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, సత్యనారాయణ రాజు , వెంకటేశ్వర్ రెడ్డి , పఠాన్ రియాజ్ , డిప్యూటీ తహశీల్దారు తన్నీరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు..

అధికారుల తీరు పట్ల ఆగ్రహం

ప్రజాశక్తి-టంగుటూరు

మూడు నెలలకొకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరైతే ప్రజా సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రజా ప్రతినిధులు అధికారులను నిలదీశారు. టంగుటూరు మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి పటా పంజుల కోటేశ్వరమ్మ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. సమా వేశంలో కారుమంచి గ్రామ సర్పంచి మన్నం శ్రీనివాస్ మాట్లా డుతూ తమ గ్రామానికి చెందిన దార్ల మాధవి అనే మహిళ సొంత గహం నిర్మించు కునేందుకు ఇప్పటికే ఐదారుసార్లు అధికారులకు అర్జీలు సమర్పించినప్పటికీ ఫలితం లేదని ఫిర్యాదు చేశారు. వాసేపల్లిపాడు గ్రామ నాయకుడు, మాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ లింగంగుంట రవిబాబు మాట్లాడుతూ వల్లూరు జాతీయ రహదారి నుండి 4 మీటర్ల

ఎంపిడిఒను నిలదీస్తున్న వైఎస్ ఎంపిపి

పరిధిలో ఉన్న తమ స్వగ్రామం వాసేపల్లిపాడుకు వెళ్లే రోడ్డు అడుగుకొంతలతో అడుగడుగునా గుంటలతో అధ్వానంగా ఉందన్నారు. గత నాలుగైదేళ్లుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే రోడ్డు నిర్మించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రత్నజ్యోతి, ఇఒపిఆర్‌డి నర్రా జగదీష్ బాబు, ఎపిఒ సుభాషిణి, ఎపిఎం హనుమంతరావు, ఎఒ స్వర్ణలత, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఒ సుబ్బారావు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

I.A.నోటీసు
మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.No. 182 / 2021
A.S.No. /2021

M.D. ప్రకాశం – పిటిషనర్ / అప్పెలెంటు
Vs
ఆంధ్ర సారమ్మ
వగైరా – రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To,
ఆంధ్ర సారమ్మ, W/o **తిరుపాలు,** RCM చర్చి పాస్టరు, పిల్లిపల్లె గ్రామం, H/o బోయమడుగు C.S. పురం మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు వ్యవహారములోని పిటిషనరు, తనపై కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి గారు **O.S.No. 6/2014** గా ఇచ్చియున్న తీర్పుపై అప్పీలు దాఖలు పరచుటలో జరిగిన ఆలస్యాన్ని మన్నించి పై కోర్టు వారు తన అప్పీలును స్వీకరించమని కోరుచూ పిటిషను దాఖలు పరచగా సదరు పిటిషను లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించియున్ననూ సదరు నోటీసులు మీకు జారీ కానందున, మీకు నోటీసులు ఈ ప్రకటన ద్వారా జారీ చేయమని పై కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు **తేది: 21-07-2023 ఉదయం గం॥ 10.30 నిముషములకు** స్వయంగా కానీ లేక మీ తరపు న్యాయవాది ద్వారా కానీ పై కోర్టు నందు హాజరుపడి మీరు తెల్పుకోవలసిన ఆక్షేపణలు తెల్పుకోగలరు. లేనియెడల సదరు వాజ్యం మీ పరోక్షమున తీర్మానించదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

ఇట్లు
షేక్ మస్తాన్ వలి, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటిషనరు తరపు న్యాయవాది
కందుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకానికి మాజీ ఎమ్మెల్యే, కళాశాల అభివద్ధి కమిటీ చైర్మన్ పోతల రామారావు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకానికి తన వంతు సహాయంగా ప్రతి నెలా రూ.5వేలు ఇస్తామని తెలిపారు. ఇంటర్మీడియట్ చదివి బైపీసీ గ్రూపులో 1000/ 972 మార్కులు సాధించిన విద్యార్థిని ఎస్.స్పందనకు రూ.25వేలు నగదు ప్రోత్సాహకాన్ని రామారావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థిని చిల్లా శారద, కళాశాల అభివద్ధి కమిటీ సభ్యులు చిడిపోతు వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు ఉన్నం వెంకటసుబ్బయ్య, కళాశాల ప్రిన్సిపల్ నారాయణరావు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ మూడవ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఒంగోలు
OS No 55/2020

Between:
సాగి వెంకట రామరాజు. ...Plaintiff
అండ్
కందిమళ్ల రామాంజనేయులు. ...Defendent

To
కందిమళ్ళ రామాంజనేయులు,
తండ్రి నారాయణస్వామి,
నివాసం డోర్ నెంబర్ 7-278-6/1, సుజాతనగర్,
ఫస్ట్ లైన్, ఒంగోలు ప్రకాశం జిల్లా.

పై దావాలో మీకు కోర్టు వారి సమన్లు అందని దృష్ట్యా మీ హాజరు నిమిత్తం తేదీ: 13.07.2023కి వాయిదా వేసి ఉన్నారు కనుక ఆ రోజు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు శ్రీయుత మూడవ అ దనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో స్వయంగా గాని వకీలుగారి ద్వారా గాని హాజరు కాగలరు లేనియెడల మీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియ జేయడమైనది

(కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

ఒంగోలు
తేది 3.07.2023 ఇట్లు
గల్లా గాంధీ
అడ్వకేట్ మరియు నోటరీ
జిల్లా కోర్టు ఎదురు ఒంగోలు

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం:112/2022

చీతిరాల సుబ్బ రామయ్య ... వాది
వర్సెస్
1. కలకట్ల బాలమ్మ మరియు వగైరాలు ... ప్రతివాదులు

టు,
డి2. కలకట్ల వెంకటేశ్వర్లు తండ్రి ఏసు,
డి3. కలకట్ల జేమ్స్ తండ్రి యేసు,
ఇద్దరు గొట్లగట్టు గ్రామం, కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబరు వాది దావా ప్రాంసరీ నోట్ల పరిహారమును రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి మీమీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా 2వ మరియు 3వ ప్రతివాదులు అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము తేదీ:10-07- 2023 నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం: 10:30 ని.లకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడని తెలుసు కొనవలయును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ:10-07-2023 **ఇట్లు**
తాటికొండ రామ మోహన్ రావు,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ **:9885636829.**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.233/2021

సిండికేట్ బ్యాంకు, గిద్దలూరు బ్రాంచి
ప్రస్తుతము కెనరా బ్యాంకు, గిద్దలూరు బ్రాంచి
రి॥బై.ఇట్స్ బ్రాంచి మేనేజర్, గిద్దలూరు ...వాది
వర్సెస్
తమ్మిశెట్టి శ్రీనివాసరావు మరియు ఒకరు ...ప్రతివాదులు

1వ ప్రతివాది అడ్రస్:-
తమ్మిశెట్టి శ్రీనివాసరావు, తండ్రి: వెంకటేశ్వర్లు,
డోర్.నెం.3-67ఎ, వడ్డె కాలని,
క్రిష్టంశెట్టిపల్లె గ్రామం& పోస్టు
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున నీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావా నందు నీకు ఏమైన ఆక్షేపణలుయున్న యెడల తేది:04.07.2023న ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

గిద్దలూరు **పిడతల రాజశేఖరరెడ్డి**
తేది:03-07-2023 **వాది తరుపు అడ్వకేట్,**
గిద్దలూరు.
సెల్ నెం.**9948897433**

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం:173/2022

మట్టా నరసింహారావు ... వాది
వర్సెస్
గొలమారి రమణారెడ్డి ... ప్రతివాది

టు,
గొలమారి రమణారెడ్డి, తండ్రి పెద్ద వెంకటరెడ్డి,
పవర్ ఆఫీస్ వీధి, విశ్వనాథపురం, పొదిలి,
ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబరు వాది దావా ప్రాంసరీ నోట్ల పరిహారమును రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి నీమీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము తేదీ:11-07- 2023 నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం 10:30 ని.లకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానించబడని తెలుసు కొనవలయును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ:11-07-2023 **ఇట్లు**
తాటికొండ రామ మోహన్ రావు,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ **:9885636829.**

బాపట్ల పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం.**596/2022**/ఇ1 "స్వల్ప వ్యవధి ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన" తేది. **03.07.2023.**

బాపట్ల పురపాలక సంఘమునకు సంబంధించిన అభివృద్ధి పనులను చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు విధానము ద్వారా అర్హతగల రిజిష్టరు కాంట్రాక్టరు దారుల నుండి టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.tender.apeprocurement.gov.in (procurement place) వద్ద చూడగలరు మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో సంబంధిత విభాగము నందు అడిగి తెలుసుకొనగలరు.

పనుల సంఖ్య :- 24

అంచనా విలువ:- రూ. 1,20,84,256/-

1) టెండరు బిడ్ లు ప్రారంభపు తేది : 03.07.2023 ఉదయం 10.00 గం॥లకు
2) టెండరు బిడ్ లు వేయుటకు ఆఖరు తేది : 10.07.2023 మధ్యాహ్నం 3.00 గం॥లకు
3) టెండరు బిడ్లు స్వీకరించు చివరి తేదీ : 10.07.2023 సాయంత్రం 4.00 గం॥లకు

సం// కమీషనరు
బాపట్ల పురపాలక సంఘం

పిఏసిఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-బాపట్ల

పిఎసిఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని రాష్ట్ర ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో ఉద్యోగులు సోమవారం బాపట్ల పాత బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా పిఎసిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతున్న సహకార సంఘాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని పిఎసిఎస్‌లో 50శాతం వాటాధనాన్ని ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వాలనే చట్ట సవరణను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పిఎసిఎస్ ఉద్యోగులకు జీవో30, 90 ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాట్యూటీ చట్టం అమలు చేయాలన్నారు. హెచ్‌ఆర్ పాలసీ అమలుచేసి వేతన సవరణను చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగానే ప్రతి ఐదేళ్లకొకసారి వేతన సవరణ జరగాలని

బాపట్లలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

కోరారు. జీవో నెంబర్ 36 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా సహకార సంఘ ఉద్యోగులకు అరవై రెండేళ్లకు రిటైర్మెంట్ వయసును పెంచాలని కోరారు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక భారం పడదని తెలిపారు. సహకార సంఘాల్లో ఉన్న ఖాళీలు వెంటనే భర్తీ చేయాలన్నారు. 2019 తర్వాత సహకార సంఘాల్లో పని చేస్తున్న సిబ్బందిని రెగ్యులర్ చేయాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు సహకార సంఘాలను ప్రైవేటుపరం చేస్తే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటారని అంశాన్ని ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల రైతులకు సొసైటీల ద్వారా ఆర్థిక సాయం అందకుండా వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాలలో ఇరుక్కుపోయే విధంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని విమర్శించారు. సహకార సంఘ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్న న్యాయమైన సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. సహకార సంఘ ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి సిఐటియు సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. అనంతరం డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని స్పందనలో డిఆర్‌ఓకు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రామాంజనేయులు, ఎంపీ మల్లికార్జునరావు, చీరాల, అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల పిఎసిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

కౌలు హక్కు పత్రాల మంజూరుకు

ప్రభుత్వం చొరవ చూపాలి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

కౌలు రైతు హక్కు పత్రాల మంజూరుకు ప్రభుత్వం చొరవ చూపాలని కౌలు రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు రాధాకృష్ణ, సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య డిమాండ్ చేశారు. సోమ వారం బాపట్ల మండలం, చుండూరుపల్లి గ్రామంలో ఇటీవల సతీష్ అనే రైతుపై దాడి జరిగింది. ఈ నేపథ్యంలో సతీష్ కుటుంబ సభ్యులను నాయకులు పరామర్శించారు. అనంతరం గ్రామంలోని కౌలురైతులతో మాట్లాడారు. రైతుకు ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని పథకాలూ అందాలన్నారు. కౌలు రైతుకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. కౌలు రైతు కార్డులు మంజూరు విషయంలో ప్రభుత్వ అధికారులు చొరవ చూపి భూ యజమానితో మాట్లాడి ఒప్పించాలన్నారు. కౌలు రైతు దరఖాస్తుపై భూ యజమాని సంతకం చేయాలనే నిబంధన తీసేయాలని డిమాండ్ చేశారు. కౌలుదారు కార్డు ద్వారా పంట రుణాలు పొందే అవకాశం ఉందన్నారు. కార్డు లేకుంటే రుణం పొందే అవకాశం పోతుందని, దీని వల్ల పంటకు పెట్టుబడి అందకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకుడు రాకేష్, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ

కాలం చెల్లిన మినుము విత్తనాలు వెనక్కి..

ప్రజాశక్తి-పంగులూరు

గత సంవత్సరం సాగుకు ఉపయోగించవలసిన మినుము విత్తనాలను, రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఈ సంవత్సరం ఇచ్చి రైతాంగాన్ని మోసం చేయాలని చేసిన ప్రయత్నం విఫలమైంది. ఈ విత్తనాలు మాకొద్దని రైతాంగం నుంచి వ్యతిరేకత రావటంతో, చేసేది లేక, విత్తనాలను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటోంది. తెలంగాణ రాష్ట్రంలో గత సంవత్సరం సాగు చేయాల్సిన మినుము విత్తనాలను, ఆ రాష్ట్రానికి చెందిన తెలంగాణ స్టేట్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి, ఇక్కడ రైతులకు అందజేసే ప్రయత్నం చేసింది. అయితే పంగులూరు మండలంలో రైతులకు అమ్మిన మినుము విత్తనాలను చూసి 'ప్రభుత్వమే రైతులను ముంచింది' అనే శీర్షికతో ప్రజాశక్తి వార్త ప్రచురించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ విత్తనాలు 9 నెలలు మాత్రమే సాగు చేయాలి. తరువాత సాగు చేసినా ఫలితం ఉండదు. అలాంటి విత్తనాలను మరో తొమ్మిది నెలలు గడిచిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడి రైతాంగానికి ఇస్తోంది. దీంతో పాటు ధర కూడా రెట్టింపు చేసి అమ్ముతున్నారు. ఈ విత్తనాలను సాగు చేస్తే మొలకశాతం తగ్గిపోయి, దిగుబడులు కూడా భారీగా తగ్గిపోతాయని చెబుతున్నారు. రైతుల నుంచి వ్యతిరేకత రావడంతో స్పందించిన

నాశిరకం విత్తనాలను వెనక్కు పంపిస్తున్న దృశ్యం

వ్యవసాయ శాఖ అధికారులు ఆ విత్తనాలను రైతులకు ఇవ్వవద్దని, వాటిని మొత్తాన్ని వెనక్కి తరలించాలని కింది స్థాయి ఉద్యోగులను ఆదేశించారు. దీంతో మండలంలోని బయటమంజులూరు, ముప్పవరం, పంగులూరు- 1, తూర్పు కొప్పెరపాడు, రైతు భరోసా కేంద్రాలకు సరఫరా చేసిన 27 క్వింటాళ్ల 48 కేజీల మినుము విత్తనాలను గుంటూరులోని ఏపీ సీడ్స్ కార్యాలయానికి తరలించారు. రైతులు ఎవరికీ తాము మినుము విత్తనాలను సరఫరా చేయలేదని, అందువలన ముప్పవరం రైతు భరోసా కేంద్రం పరిధిలో ఇబ్బంది ఏమీ లేదని, తమకిచ్చిన ఐదు క్వింటాళ్ల మినుము విత్తనాలను వెనక్కు పంపుతున్నామని ముప్పవరం రైతు భరోసా కేంద్రం ఇన్‌ఛార్జి దినేష్ తెలిపారు. ఏదిఏమైనా మోసాలను అరికట్టాల్సిన ప్రభుత్వమే రైతాంగాన్ని మోసం చేయాలని ప్రయత్నించడం పట్ల రైతుల్లో వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.

డాక్టర్ వేధింపులు

ఎఎన్ఎం ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

తనతో ఫ్రెండ్లీగా ఉండటం లేదని డాక్టర్ వేధింపులకు పాల్పడటంతో ఏఎన్ఎం ఆత్మహత్యకు యత్నించిన ఘటన పుల్లలచెరువు మండలం నాయుడుపాలెంలోని హెల్త్ సబ్‌సెంటర్‌లో గురువారం జరిగింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం..

చికిత్స పొందుతున్న ఎఎన్ఎం

పుల్లలచెరువు మండలం నాయుడు పాలెంలోని హెల్త్ సబ్ సెంటర్‌లో ఎ.దేవికా బాయి ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తోంది. పుల్లలచెరువులోని ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ కంచర్ల నాగార్జునగౌడ్ తనతో ఫ్రెండ్లీగా ఉండటం లేదనే ఉద్దేశంతో దేవికాబాయిని నిత్యం వేధింపులకు గురి చేస్తున్నాడు. దేవికాబాయి పట్ల అనుచితంగా ప్రవర్తిస్తూ దుర్భాషలాడుతు న్నాడు. మీటింగుల పేరుతో పిలిచి అందరు సిబ్బంది ముందు ఆమెపై విరుచుకుపడు తున్నాడు. ఒక సందర్భంలో ఆమె భర్త ముందు సైతం దుర్భాషలాడాడు. ఇదంతా గత ఫిబ్రవరి నెల నుంచి జరుగుతోంది. దీంతో దేవికాబాయి ఈ విషయాన్ని అధికారుల దృష్టికి సైతం తీసుకెళ్లింది. ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. దీనికి తోడు తాను తలచుకుంటే ఏమైనా చేయగలనని,. ఎవ్వరికి చెప్పినా ఏమీ కాదంటూ ఇష్టానుసారంగా మాట్లాడుతూ ఎప్పుడు పడితే అప్పుడు వైద్యశాలకు రావాలంటూ హుకుం జారీ చేస్తున్నాడు. ఇటీవల డాక్టర్ మాట వినలేదంటూ ఆమెపై ఎంక్వైరీ సైతం పెట్టించాడు. తాను తలచుకుంటే ఏమైనా చేయగలనని, తనతో ఫ్రెండ్లీగా ఉంటే ఇబ్బందులు ఉండవంటూ వేధిస్తున్నాడు. ఇదే క్రమంలో సోమవారం కూడా తనపై అనుచితంగా ప్రవర్తించడంతో తట్టుకోలేక హెల్త్ సబ్‌సెంటర్‌లో యాంటీబయాటిక్ టానిక్‌లు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. డాక్టర్ వేధింపులు తాళలేకే ఆత్మహత్యకు యత్నించినట్లు ఆమె తెలిపింది. ప్రస్తుతం యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతోంది. ఈ విషయమై పుల్లలచెరువు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ కంచర్ల నాగార్జునగౌడ్‌ను వివరణ కోరగా అవన్నీ ఆరోపణలేనని, వర్కు పరంగా రిపోర్టు అడిగినందుకు తనపై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు.

టిడిపిని ప్రతి ఇంటికీ చేర్చడమే లక్ష్యం: వేగేశన

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల నియోజక వర్గంలోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యమని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. సోమవారం బాపట్ల మండలం తూర్పు పిన్నిబోయినవారి పాలెంలో ఇంటింటికీ తెలుగుదేశం, మీ మాట – నా బాట కార్యక్రమాన్ని నరేంద్రవర్మ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఇటీవల ప్రకటించిన 'భవిష్యత్తుకు గ్యారెంటీ' మ్యానిఫెస్టో ప్రచారంలో భాగంగా గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ విధానాలను వివరించారు. మహిళలకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచితోపాటు పార్టీ విధానాలతో పాటు నియోజకవర్గంలో తాము చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల వివరాలు భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో తమను గెలిపించాలని కోరారు. తొలుత పార్టీ నాయకులు భారీ ర్యాలీతో నరేంద్రవర్మకు స్వాగతం పలికారు. గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన నరేంద్రవర్మ నివాళులర్పించి ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ప్రారంభించారు. గ్రామంలో మహిళలు హారతులు పడుతూ నరేంద్రవర్మకు ఘన స్వాగతం పలికారు.

ప్రజలతో మమేకమైన వేగేశన నరేంద్రవర్మ


నామకరణ వేడుకలో పాల్గొన్న దామచర్ల జనార్ధన్

నామకరణ వేడుకలో దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలోని బిఎంఆర్ ఇన్‌ఫ్రాలో బొమ్మిశెట్టి శంకర్‌రావు మనమరాలు నామకరణ వేడుకలలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆదేశించారు. కార్యక్రమం టిడిపి ఒంగోలు నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు పాల్గొన్నారు. అదేవిధంగా గురుపౌర్ణమి సందర్భంగా ఒంగోలు నగరంలోని సంతపేట సాయిబాబా దేవాలయంలో దామచర్ల జనార్ధనరావు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అక్కడ జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దామచర్ల సతీమణి దామచర్ల నాగ సత్యలత హాజరయ్యారు.

సంక్షేమమే లక్ష్యంగా పాలనలో సంస్కరణలు

ప్రజాశక్తి-నిజాంపట్నం

పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో సంస్కరణలు తెచ్చారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. సోమవారం నిజాంపట్నం గ్రామంలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీ మోపిదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, ఎంపీటీసీ నాజర్ ఖాన్, ఎంపీడీవో ఎన్ నాగలక్ష్మి, ఉప సర్పంచ్ మార్కండేయులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-అద్దంకి

రోటరీ క్లబ్ అఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో సింగరకొండ శ్రీరామ వృద్ధుల ఆశ్రమంలో సోమవారం అన్నదాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం కత్తి దానియేల్ (రిటైర్డ్ మునిసిపల్ శానిటరీ మేస్త్రి) ప్రథమ వర్ధంతి సందర్భంగా, వారి భార్య సుబ్బులమ్మ, వారి కుమారులు సుబ్బారావు, రాఘవరావు, మోషే, వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో జరిగినది. ఈ కార్యక్రమం లో రోటరీ నూతన ప్రెసిడెంట్ చిన్ని మురళీ కష్ణ, సెక్రటరీ చప్పిడి వీరయ్య, ట్రైనర్ మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు మలాది శ్రీనివాసరావు, ఆశ్రమ నిర్వాహకులు రావూరి రంగయ్య, దానియేలు భార్య సుబ్బులమ్మ, కుమారులు సుబ్బారావు, రాఘవరావు, వారి కుటుంబ సభ్యులు, ఆశ్రమంలోని వృద్ధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, కీర్తిశేషులు

జగనన్న ప్రభుత్వం పేదల పక్షపాతి

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

జగనన్న ప్రభుత్వం పేదల పక్షపాతి అని వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. సోమవారం మండలంలోని మల్లాయపాలెం గ్రామంలో గడప గడపకూ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షులు సంతమాగులూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చింతల పేరయ్య, గ్రామ సర్పంచి జూపల్లి రాఘవరావు, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, సర్పంచులు ధూళిపాళ్ల బులిరామయ్య, తన్నీరు లేపాక్షి విష్ణు, జెసిఎస్ మండల ఇన్చార్జి టీ నరేష్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ శ్రీను వలి, ముద్దపాటి శంకర్, మల్లాయపాలెం మాజీ సర్పంచ్ అబ్బారెడ్డి బాలకృష్ణ, అబ్బారెడ్డి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ పోస్ట్‌మాస్టర్ పాండురంగారావు మృతి

ప్రజాశక్తి-పంగులూరు

పంగులూరుకు చెందిన రిటైర్డ్ పోస్టుమాస్టర్ మహేశ్వరబొట్ల పాండురంగారావు(73) ఆదివారం రాత్రి హైదరాబాదులో మరణించారు. పాండురంగారావు సుదీర్ఘ కాలం పాటు పంగులూరులో పోస్ట్‌మాస్టర్‌గా పనిచేశారు. పంగులూరులో యువకులు యూత్ యూనియన్ పేరుతో ఏర్పాటు చేసిన యువజన సంఘంలో ఆయన సభ్యుడుగా పని చేశారు. బ్యాడ్మింటన్ క్రీడాకారుడుగా, క్యారంబోర్డు క్రీడలో రాష్ట్రస్థాయిలో ఆడి మంచి పేరు సంపాదించారు. కళా రంగంపై మక్కువతో అనేక నాటకాల్లో నటించారు. పోస్టుమాస్టర్‌గా ఈ ప్రాంతంలో పాండురంగారావు అందరికీ సుపరిచితుడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పాండు రంగారావు హైదరాబాదులో ఉంటున్న కుమారుడు దగ్గరికి వెళ్లి అక్కడే మరణించారు. ఆయన మృతదేహాన్ని సోమవారం ఉదయం పంగులూరులోని ఆయన స్వగృహానికి తీసుకొచ్చారు. మరణించిన పాండురంగారావుకు భార్య శారద, కుమారుడు విశ్వనాథ్, కుమార్తె రేణుక ఉన్నారు. పాండురంగారావు మృతదేహాన్ని వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య, సిపిఎం సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు, జిల్లా నాయకులు రాయని వినోద్ బాబు, సాహితీ స్రవంతి బాపట్ల జిల్లా కన్వీనర్ చందలూరు నారాయణరావు, పలువురు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న కౌన్సిలర్ సూరగాని లక్ష్మి

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-చీరాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్షను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ సూరగాని లక్ష్మి అన్నారు. సోమవారం చీరాల పట్టణంలోని 5వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ జంజరం శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు నెల రోజుల కార్యక్రమంలో ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ ఐసయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న నాయకులు

పెంచిన విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలి

ప్రజాశక్తి-చీరాల: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుల నడ్డి వీరిచే విధంగా పెంచిన విద్యుత్ చార్జీలను, స్మార్ట్ మీటర్ల విధానాన్ని వెంటనే రద్దు చేయాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె జిలాని అన్నారు. సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గిచాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె జిలాని మాట్లాడుతూ పాదయాత్రలో విద్యుత్తు చార్జీలపై ఇచ్చిన హామీలు నేడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి గుర్తులేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నాలుగేళ్లలో ఏకంగా 8సార్లు విద్యుత్తు చార్జీలు పెంచడంతో సామాన్యులు అల్లాడిపోతున్న పరిస్థితులు నేడు రాష్ట్రంలో ఉన్నాయన్నారు. దీంతోపాటు ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ బిల్లులు దోపిడీని జరుగుతుందన్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలు సైతం స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తే వైసిపి ప్రభుత్వం మాత్రం స్మార్ట్ మీటర్ల విధానం తీసుకురావాలని చూడటంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే విద్యుత్తు చార్జీలను పూర్తిగా అదుపు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిలాని, అమీర్, యాసిన్, రబ్బాని, సైదా పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులు దుర్మార్గం

- తులసిచందుపై బెదిరింపులు తగదు
- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-చీరాల

సమాజంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా వ్యవస్థపై దాడులు చేయటం దుర్మార్గమైన చర్య అని, ప్రశ్నించే గొంతులను నొక్కేయాలని చూస్తున్న మతోన్మాద దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజా సంఘాల నాయకులు, పలువురు సీనియర్ జర్నలిస్టులు అన్నారు. ఇండిపెండెంట్ జర్నలిస్ట్ తులసి చందును హత్య చేస్తామన్న బెదిరింపులను ఖండించేందుకు "మీడియా స్వేచ్ఛ-అవాంతరాలు" అనే అంశంపై ఏపీడబ్ల్యూజేఎఫ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేద్కర్ భవనంలో సీనియర్ జర్నలిస్టు దమ్ము విజయభాస్కర్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ప్రశ్నించే స్వరాలపై మతోన్మాద దాడులు జరుగుతున్నాయని, దేశభక్తి అంటే ప్రశ్నించే గొంతులపై దాడి చేయడమేనా అంటూ ప్రశ్నించారు. వాస్తవాలను ప్రజల్లోకి తీసుకు వెళుతూ చీకటి

రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు

శక్తుల అరాచకాల గురించి వార్త కథనాలతో ప్రజలలో చైతన్యం కలిగించిన సీనియర్ జర్నలిస్టు గౌరీ లంకేష్‌ను నాడు తన ఇంటి వద్దనే దుండగులు తుపాకులతో అత్యంత దారుణంగా కాల్చి చంపిన ఘటనలు ఉన్నాయని అన్నారు. నేడు బిజెపి, ఆర్ఎస్ఎస్, కుట్ర పూరిత చర్యలను ప్రజలకు తెలియజేస్తూ వార్త కథనాలను, విశ్లేషణలు ప్రసారం చేస్తూ ప్రశ్నిస్తున్న ఇండిపెండెంట్ జర్నలిస్టు తులసి చందును హత్య చేస్తామన్న బెదిరింపులను తీవ్రంగా ఖండిస్తున్నామని వారు అన్నారు. మీడియా స్వేచ్ఛను హరించాలని చూస్తున్న చీకటి శక్తులను, మతోన్మాదులను కఠినంగా శిక్షించాల న్నారు. జర్నలిస్టు తులసి చందుపై దాడులు జరిగితే దానికి పూర్తి బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. జర్నలిస్టు తులసి చందుకు రక్షణ కల్పించాలని కోరుతూ ఆర్‌డిఒ సరోజినికి ప్రజాసంఘాల నాయకులు, జర్నలిస్టులు వినతిపత్రం అందజేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు తీర్మానించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు మాచర్ల మోహన్‌రావు, గుమ్మడి ఏసురత్నం, పి కొండయ్య, ఎన్ బాబురావు, యల్ జయరాజు, శీలం వెంకటేశ్వర్లు, గొర్రెపాటి రవి, ఎస్‌కే జిలాని, గజవల్లి శ్రీను, మీడియా ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

దళితుల భూమి దళితులకు ఇవ్వాలి

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

మండలంలోని కూకట్లపల్లి గ్రామం దళితుల భూములు దళితులకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరోజు బల్లికురవ తాసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం గత 30 సంవత్సరాల క్రితం కూకట్లపల్లి దళితులు, ఎస్టీలకు ప్రభుత్వం డీకే పట్టాలు మంజూరు చేశారని ఈ భూములు కొంతమంది పెత్తందారులు ఆక్రమించుకొని దళితులను భూములోనికి రానివ్వకుండా అడ్డుకుంటున్నారని, ఈ విషయమై అనేకసార్లు అధికారులకు తెలియజేసినా సమస్య పరిష్కారం చేయటం లేదని అన్నారు.

కుందేరు ఆక్రమణను తొలగించాలని

తహశీల్దారుకు ఫిర్యాదు

ప్రజాశక్తి-వేటపాలెం

కుందేరు ఆక్రమణలను తొలగించాలని మండల తహశీల్దార్ అశోక్ వర్ధన్‌కు సోమవారం రావూరిపేట గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. నాయునిపల్లి సర్వే నెంబర్ 148లో కుందేరు డ్రైన్‌కు చెందిన భూమిలో అక్రమార్కులు, రిటైర్డ్ ఉద్యోగులు దాదాపు ఇరవై ఎకరాలు ఆక్రమించారు. రొయ్యల చెరువులు, మామిడి తోటలు సాగు చేసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారని విమర్శించారు. పంచాయతీ, డ్రైనేజీ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎలాంటి చర్యలు తీసుకొన్న దాఖలాలు లేవని పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం రద్దు చేసినట్లు అధికార్లు ప్రకటించకపోవడంతో అర్జీదారులు యథావిధిగా హాజరయ్యారు. తహశీల్దార్ అశోక్‌వర్ధన్ మాత్రం మండల విఆర్‌ఒలు, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. సుమారు రెండు గంటలుకు పైగా వివిధ సమస్యలపై వచ్చిన అర్జీదారులు కార్యాలయ ప్రాంగణంలో పడికాపులు కాశారు. అర్జీదారులు కూర్చోవడానికి వసతి లేదని, గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చిందని వేటపాలేనికి చెందిన రామప్రసాద్ వాపోయారు.

ఓటర్ల తొలగింపు పట్ల అప్రమత్తంగా ఉండాలి

పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే టిడిపి లక్ష్యం

బాపట్ల టిడిపి పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

అరాచక రాక్షస పాలన పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. సోమవారం మార్టూరులో ఎమ్మెల్యే ఏలూరి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ పాలన గాడిలో పడాలంటే తెలుగుదేశంతోనే సాధ్యమ న్నారు. రానున్న రోజుల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా తెలుగుదేశం ప్రభంజనాన్ని అడ్డుకోవడం అసాధ్యమన్నారు. అడ్డదారులు తొక్కి తిరిగి అధికారంలోకి రావాలని వైసిపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. నిజాయితీగా గెలవలేమనే భయంతో ఓటర్లను తొలగించి అక్రమ ఓటర్లను చేర్పించేందుకు కుయుక్తులు పన్నుతోందన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల చివరి రోజు వరకు అప్రమత్తంగా పని చేయాలని అన్నారు. ఓటర్ల తొలగింపుపై ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. ఓటర్ల వ్యవహారంలో అధికారులు నిష్పక్షపాతకంగా వ్యవహరించాలన్నారు. అర్హులైన ఓటర్లకు ఓటు హక్కు కల్పించాలన్నారు. ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని ఏలూరి గుర్తు చేశారు. ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం పునర్నిర్మాణమే లక్ష్యంగా అధినేత చంద్రబాబు మినీ మేనిఫెస్టో రూపకల్పన చేశారన్నారు. అనంతరం గురు పౌర్ణమి వేడుకల సందర్భంగా మార్టూరులో సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మార్టూరులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

టిడిపి శ్రేణులతో ఎమ్మెల్యే గొట్టిపాటి సమీక్ష

ప్రజాశక్తి-అద్దంకి

సంతమాగులూరు మండలం అడ్డరోడ్డులోని అతిథి గృహంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని తంగేడుమల్లి, చవిటిపాలెం, గురిజేపల్లి గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తల తో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సోమవారం విడివిడిగా సమీక్షించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చెల్లించాల్సిన బకాయి లను తక్షణమే విడుదల చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో పనికి ఆహార పథకం కింద పూర్తి చేసిన పనులకు దాదాపుగా 2 నెలలకు సంబం ధించి రూ.250 కోట్ల మేర కూలి బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద కూలీలకు ఉపాధి కల్పించే ఆశయంతో రూపొం దించిన పనికి ఆహార పథకానికి ఈ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని ఎమ్మెల్యే గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్ నెలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.250 కోట్ల ఉపాధి కూలీల బకాయిలు తక్షణమే చెల్లించాలని కోరారు. ఉపాధి హామీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన వేలకోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర శాఖలకు

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

మళ్లించి లక్షలాది మంది కూలీలకు అన్యాయం చేస్తోందన్నారు. వర్షాకాలం ప్రారంభమైనా రోడ్లకు కనీసం పాచ్ వర్కులు కూడా చేయక పోవడం వల్లనే రోడ్లు చెరువులును తలపిస్తున్నాయన్నారు. గ్రామాల లో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు కేంద్రం నిధులు అందించినా రాష్ట్రం విడుదల చేయకపోవడం వలన పలువురు చిన్న కాంట్రాక్టర్లు రోడ్డున పడ్డారన్నారు. గుత్తేదారులు అప్పులపాలై వడ్డీలు కట్టలేక ఉన్న ఇళ్ళు, వాకిళ్ళు అమ్ముకుంటున్నారని, కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. పరిపాలన లో ఘోరంగా విఫలమైన జగన్‌రెడ్డి అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని, టిడిపి మద్దతుదారుల ఓట్లు తొలగించే కుట్ర నడుస్తోందని అన్నారు. ప్రతి బూలింగ్ బూత్‌లో ఓటరు జాబితాపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓడిపోతామనే భయంతో వైసీపీ సానుభూతిపరుల కుటుంబాల్లో ఉన్న 15 నుంచి 18ఏళ్ల లోపు ఉండే పిల్లల ఓట్లు నమోదు కార్యక్రమానికి తెరలేపారని, ఇలాంటి అక్రమాలకు పాల్పడే అధికారులు కింది స్థాయి సిబ్బంది నుంచి పైస్థాయి వారెవరైనా వదిలేదిలేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందుకే చంద్రబాబు మినీ మేనిఫెస్టోతో ప్రజలను ఆదుకోవడానికి మహాశక్తి, అమ్మకు వందనం, యువగళం నిధి, బిసిలకు రక్షణ చట్టం, ఆడబిడ్డ నిధి, అన్నదాతకు 20 వేలు, యువగళం నిధి ద్వారా నిరుద్యోగ యువతకు నెలకు 3వేల రూపాయలు, 20 లక్షల ఉద్యోగాల కల్పన, ఇంటింటికీ కుళాయి, వంటి పథకాలతో ముందుకు వచ్చారని చెప్పారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన, అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే టిడిపిని గెలిపించాలని, చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరాన్ని క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి వివరించాలని నేతలకు దిశా నిర్దేశం చేశారు.

ఉత్తమ ఫలితాలే లక్ష్యం

అడ్డాల శ్రీనివాసరావు, సెక్రటరీ మరియు కరస్పాండెంట్, సహజానంద హైస్కూల్

ప్రజాశక్తి - కొండపి

ఉత్తమ ఫలితాల సాధన కోసం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు సహజానంద హైస్కూల్ సెక్రటరీ మరియు కరస్పాండెంట్ అడ్డాల శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిరంతరం శ్రమే తమ విజయానికి మార్గమని తెలిపారు. కృషి, పట్టుదల ఉంటే మంచి ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. గ్రామీణ వాతావరణంలో క్రమశిక్షణే ధ్యేయంగా అంకితభావంతో తాము పని చేస్తున్నట్లు తెలిపారు. కమ్యూనికేషన్ స్కిల్స్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తూ క్రియేటివ్ టాలెంట్స్‌కు అదనపు ప్రోహత్సాన్ని అందిస్తూ లాభ నష్టాలతో సంబంధం లేకుండా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. 2023 పదవ తరగతి పరీక్షల్లో 73 మందికి గానూ 72 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. చొప్పవరపు నాని ఈశ్వర్ అనే విద్యార్థి 591 సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా కిలారి హారిక(581), మూలె ఉపేంద్రరెడ్డి(580), బెజవాడ వాసుకిరణ్(578), కాలం వేణు (577), వీర్తినేని పవన్‌కళ్యాణ్(574), ఉమ్మినేని భానుచంద్ర(573), చిన్నపురెడ్డి యోగేంద్రరెడ్డి (572), యస్.కె. సానియా మీర్జా (570), కానికపోగు వాసు (567), మాకినేని హేమలత(565), కదిరి పూజిత (563), గట్టిబోయిన గణేష్(563), వీర్తినేని

అడ్డాల వెంకట పద్మావతి (ఫైల్)

పవన్(556), సిరిగిరి తరుణేంద్రశేఖర్‌రెడ్డి (550) మార్కులు సాధించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైనా ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామన్నారు. 6వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు ఐఐటి పౌండేషన్ కోర్సు , కంప్యూటర్ విద్య, డిజిటల్ విద్యా భోదన, వెనుక బడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ, రీడింగ్ , సిల్స్ డవలప్‌మెంట్ పెంపొందిం చేందుకు కృషి చేస్తున్నట్లు అడ్డాల వెంకట పద్మావతి జ్ఞాపకార్థంగా ప్రతి ఏడాది సామాజిక సేవా కార్యక్రమాలు సంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటి వరకూ 15 సార్లు ఉచిత కంటి శిబిరాలు నిర్వహించిన 6500 మంది కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. 4000 మందికి పైగా కంటి ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు. 3000 మందికి కళ్ల అద్దాలను అందజేసినట్లు తెలిపారు.

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు

మలసాని హరినాథ్,కరస్పాండెంట్,శాంతినికేతన్ హైస్కూల్

ప్రజాశక్తి-కొండపి

సాధారణ విద్యార్థులతో అసా ధారణ ఫలితాలు సాధి స్తున్నట్లు శాంతినికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ మలసాని హరినాథ్ తెలిపారు. వ్యవసాయం, చేతి వృత్తులు, చిరువ్యాపాలపై ఆధారపడి నిరంతరం పరుగులు తీసే తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించే స్థితిలో లేరని తెలిపారు. అయినప్పటికీ వారి ఆశయాల సాధన కోసం తాము అంకిత భావంతో పనిచేస్తే పిల్లలకు తగిన శ్రద్ధతో విద్యాభోదన అందిస్తున్నట్లు తెలి పారు. విద్యా వ్యాపారంగా కాకుండా ఉన్నత విలువలు తెలియచేసే విధంగా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా భవిష్యత్తు తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు తెలిపారు. మండల స్థాయి, జిల్లా స్థాయిలో కాకుండా రాష్ట్ర స్థాయిలో తమ విద్యార్థులు ప్రభంజనం సృష్టించి నట్లు తెలిపారు. తమ విద్యార్థులు గుంటుపల్లి మేఘన(594), వై.శిరీష (580), వి.విష్ణుప్రియ(571), జస్వంత్ (571),టి.హేమంత్(570), వి.మోహన (569), ఆర్.సాగర్(563), టి.మహాలక్ష్మి (561), టి.స్ఫూర్తి(555), కె.జయ కుమార్(550), ఏ.ఉమేష్(547),

చందు(541), జి.నమ్రత చౌదరి(538), టి.తేజ రమణ(532), పి.మహేష్ (532), జె.తేజశ్విని (532), వి.మదు కీర్తన(530), పి.నవ్యశ్రీ(525), సిహెచ్ వి.ఎన్.మనోజ్‌కుమార్(522), వై.ధనలక్ష్మి(521), ఎస్‌కె ఇమ్రాన్(521), యం.సుదీప(516), సిహెచ్ సాత్విక్ (514), సిహెచ్ సాయి శ్రీనివాసు(512), వై.సంజన(508), ఎ.అజయ్ కుమార్ (501) మార్కులు సాధించినట్లు తెలి పారు.. జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించే దిశగా సిలబస్, ఐఐటి-మెడికల్ ఫౌండేషన్‌లో ప్రత్యేక ప్రణాళికతో శిక్షణ ఇస్తున్నామన్నారు. చేతి రాత మెరుగుదలకు, కమ్యూనికేషన్స్ స్కిల్స్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు. రోజురోజుకూ మారుతున్న ఆధునిక ప్రపంచానికి అనుగుణంగా డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ మరియు సైన్స్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పదో తరగతి విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఉత్తమ బోధనే లక్ష్యం

డాక్టర్ కృష్ణ ,అకడమిక్ డైరెక్టర్ , కృష్ణవేణి టాలెంట్ స్కూల్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మారుతున్న విద్యా ప్రమాణాలకు అగుణంగా నాణ్యమైన విద్యను బోధిస్తూ విద్యార్థుల ఉన్నత లక్ష్యాలకు బాటలు వేస్తున్నట్లు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఎం.కృష్ణ తెలిపారు. 2015లో పాఠశాలను ప్రారంభించినప్పటి నుంచి నిరంతర శ్రమ, అకుంఠిత దీక్ష, ఉత్తమ ప్రణాళికలతో అత్తుమ మార్కులు సాధిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాఠశాల పూర్వ విద్యార్థులు మోక్షిత్ గుప్తా బిఐఐటిలో సీటు సాధించినట్లు తెలిపారు. రామగిరి మహేష్ ఎల్‌అండ్‌టిలో మంచి ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరినట్లు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులకు విద్యతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియ జేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నతనం నుండే విద్యార్థులలో మంచి లక్షణాలను అలవర్చుకునేలా తగిన క్రమశిక్షణ పద్ధతులను విద్యార్థులకు నేర్పుతున్నట్లు తెలిపారు. కంప్యూటర్ శిక్షణ, స్కిల్ డెవలప్‌మెంట్, స్పోకెన్ ఇంగ్లీష్, కరాటే, చేతిరాత, యోగా, 1 నుంచి 5వ తరగతి వరకూ గణితంలో అబాకస్ తరగతులు, 6 నుంచి 10వ తరగతి వరకు ఐఐటి నీట్ ఫౌండేషన్ కోర్సుపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. బెంగుళూరు ఉపాధ్యాయులచే స్పోకేష్ ఇంగ్లీష్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా 2019లో 15 అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు మంజూరు కాగా అందులో 14 ప్రభుత్వ పాఠశాలలకు కేటాయించారన్నారు. జిల్లా వ్యాప్తంగా తమ పాఠశాలకు ల్యాబ్ మంజూరైందన్నారు. ఈ ల్యాబ్ ద్వారా రోబోటిక్ పరికరాలు కొనుగోలుకు ఏడాదికి రూ. 2 లక్షలు దాకా ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. అన్ని రకాల సౌకర్యాలు, అవసరమైన క్లాసులను నిర్వహిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అవసరమైన ప్రతి ఒక్క అంశాన్ని పాఠశాలలో అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

బూచేపల్లి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-దర్శి

గురుపౌర్ణమి సందర్భంగా ఎన్‌ఎపి చెరువు వద్ద ఉన్న సాయిబాబా గుడిలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ కూడా స్వామి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొ న్నారు. **మార్కాపురం :** మార్కాపురం లోని నెహ్రూ బజారులో నున్న షిర్డీసాయి బాబా మందిరంలో. జవహార్‌నగర్ కాలనీలోని సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు.

పూజలు నిర్వహిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

ఈ వేడుకల్లో మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు, మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. నెహ్రూ బజారులోని బాబా మందిరానికి రూ. 5లక్షల విలువైన వెండి గొడుగును యక్కలి వెంకటనారాయణ కుటుంబ సభ్యులు బహూకరించారు.

వసతి గృహాల్లో తనిఖీ

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకంలోని బీసీ వసతి గహాన్ని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వసతుల గురించి తెలుసుకున్నారు. అనంతరం వంట గది, సరుకులు, కూరగాయలను తనిఖీ చేశారు. **పెద్దదోర్నాల :** స్థానిక ఏకలవ్య, గురుకుల పాఠశాల, రెసిడెన్షియల్ పాఠశాల, బీసీ వసతి గృహాలను ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడారు. వసతి గృహంలోని వసతుల పట్ల ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు వేణుగోపాల్, ఎంఇఒ మస్తాన్ నాయక్, ప్రన్సిపల్, వారెన్లు పాల్గొన్నారు.

సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-బేస్తవారిపేట

బేస్తవారిపేట పంచాయతీలో సిసి రోడ్ల నిర్మాణానికి గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు సోమవారం శంకుస్థాపన చేశారు. తొలుత మెయిన్ రోడ్డు నుంచి ఒంగోలు రోడ్డుకు ఉపాధి హామీ నిధుల నుంచి రూ. 80 లక్షలతో నిర్మించిన లింకు రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం బీసీ కాలనీలో రూ.6లక్షలు, పాపాయిపల్లిలో రూ.6 లక్షలు, సోమవారి పేటలో రూ.6లక్షలు, అచ్చిరెడ్డి కాలనీలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓ సూరారెడ్డి, జడ్‌పిటిసి వెంకట్ రాజు, ప్రేమానందం, వైస్ సర్పంచి మట్ట రమేష్ బాబు, ఎంపిడిఒ చెన్నకేశవరెడ్డి, పంచాయతీ రాజ్ ఎఇ శ్రీనివాస నాయక్ కాంట్రాక్టర్లు చెగిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి, వెన్న భాస్కర్ రెడ్డి, బాదం శివకుమార్, జక్కా కుమార్, కొండా రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యంత్ర పరికరాలు అందజేత

ప్రజాశక్తి-పొదిలి

రైతులు సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఏలూరులో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా నీటి యాజమాన్య ద్వారా అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలన్నారు. అనంతరం వాటర్ డెవలప్‌మెంట్ కమిటీ - ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన పథకం 2.0లో భాగంగా పిఎస్‌ఐ నిధులతో సబ్సిడీపై రైతులకు ట్రాక్టర్ గోర్లు, డ్రిప్ పైపులు, పవర్ స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవ రెడ్డి, పొదిలి ఎఎంసి మాజీ చైర్మన్ గుజ్జుల రమణా రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఇఒకు అభినందనలు

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి ఎంఇఒగా సానికొమ్ము వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సందర్భంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో పలువురు ఎంఇఒకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి చిన్నస్వామి,జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు మన్నం సుబ్బారావు, దేవదాసు,ఎస్‌కె.శిలార్, చల్లా శ్రీనివాస్, మండల కార్యదర్శి చలువాది శ్రీనివాసరావు, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, మండల నాయకులు భాస్కర్, పి.భాస్కర్, పివి. కోటేశ్వరరావు, రాఘవరావు,పీరుసాహెబ్,ఆంజనేయులు,కోటేశ్వరరావు, వివిధ సంఘాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డాక్టర్ చాపల వంశీకృష్ణకు మాతృ వియోగం

కొత్తపట్నం : ఒంగోలులోని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎమ్‌డి డాక్టర్ చాపల వంశీకష్ణ, శివాని పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు చేపల కోటేశ్వరరావుకు మాతృ వియోగం కలిగింది. వారి మాతృమూర్తి చాపల అక్కమ్మ కొత్తపట్నం మండలం కె.పల్లె పాలెం గ్రామంలో సోమవారం మృతిచెందారు. ఆమె మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

చాపల అక్కమ్మ (ఫైల్)

హుండీ ఆదాయం లెక్కింపు

జరుగుమల్లి : మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలోనున్న శ్రీపోలేరమ్మ దేవస్థానం హుండీ ఆధాయాన్ని సోమవారం లెక్కించారు. మూడు నెలల 13 రోజులకు హుండీ ఆదాయం రూ.13,43,666 వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఆలయ కార్య నిర్వ హణాధికారి రావెళ్ళ శివశంకరు, దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలు తగ్గించాలని నిరసన

ప్రజాశక్తి-కొండపి

కూరగాయాలు, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్ చేశారు. కూరగాయల ధరలు, నిత్యావసరాల ధరలు తగ్గించాలని మండల పరిధిలోని పెరిదేపి గ్రామంలో ఐద్వా కొండపి మండల కమిటీ ఆధ్వర్యంలో కూరగాయల దండలు వేసుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కంకణాల రమాదేవి మాట్లాడుతూ గత రెండు వారాల నుంచి కూరగాయలు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని తెలిపారు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు కొనలేని పరిస్థితి ఏర్పండిందన్నారు. గత నెలలో కిలో 40 రూపాయలు పలికిన టమోటా ధర రూ.140 కి చేరిందన్నారు. అన్ని రకాల కూరగాయల ధరలు పెరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల ఉపాధ్యక్షురాలు అంగలకుర్తి విశ్రాంతి, మండల కార్యదర్శి మాధవి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అంగలకుర్తి బ్రహ్మయ్య, మల్లెల పేతురు, పరిమళ, కెజియా, సంపూర్ణ, సుభాషిని, ఆదాము, అంజమ్మ, కోటిరత్నం, లక్కిపోగు నిర్మల పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఐద్వా నాయకులు

అధిక దిగుబడులు సాధించాలి : ఎడిఎ

ప్రజాశక్తి- సిఎస్‌పురంరూరల్

ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించి రైతులు అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాఖ ఎడిఎ ఎవి. రమణ తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధిలోని డిజిపేట, పెదగోవులపల్లి రైతు భరోసా కేంద్రాల వద్ద రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు సోమవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ ఖరీఫ్ పంటల సాగులో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. వరి, రాగి, కంది, మినుము, పత్తి, సజ్జ, మిరప పంటల సాగులో యాజమాన్య పద్ధతులు గురించి జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు వి. వెంకట శేషమ్మ, ఎ. శైలజా రాణి వివరించారు. ఈ కార్యక్రమంలో డిజిపేట సర్పంచి ఊటుకూరు సుదర్శనం, సింగిల్ విండో డైరెక్టర్ వాడా లక్ష్మీరెడ్డి, మాజీ ఎంపిటిసి మితికేల గురవయ్య, పెదగోగులపల్లి ఉపసర్పంచి మిరియం వెంకటేశ్వర్లు, స్థానిక ఎఒ జి.మధు, ఎపిఎం విద్యాసాగర్, రైతు భరోసా కేంద్రాల విఎఎలు, , రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎడిఎ రమణ

పేదల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం

పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి తెలిపారు. మార్కాపురం- 1 సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు 1వ వార్డు కౌన్సిలర్ మారంరెడ్డి పుష్పలతా రామకృష్ణారెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి గడప గడపకూ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు సిరాజ్, షేక్ చిన్న షెక్షావలి, కొత్త కృష్ణ, వైసిపి నాయకులు డాక్టర్ మక్బుల్‌బాష,పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజలకు ప్రయోజనం

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిధిలోని పెదఅలవలపాడు గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 11 రకాలు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి చెరుకూరి సతీష్, తహశీల్దారు కె.ప్రవీణ్‌కుమార్, ఎంపిడిఒ శ్రీనివాస్‌రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ శీలం సుదర్శన్, పెదఅలవలపాడు సచివాలయ కన్వీనర్లు, గహసారదులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించనున్నట్లు తహశీల్దారు రవీంద్రరెడ్డి తెలిపారు. మండల పరిధిలోనినరసాయపాలెం, గంగపాలెం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, గహ సారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.**గిద్దలూరు రూరల్ :** మండల పరిధిలోని కొమ్మునూరు గ్రామంలో ఎంపిపి కడప లక్ష్మి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు దరఖాస్తు చేసుకున్న ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కడప వంశీధర్ రెడ్డి, ఎంపిడిఒ హేమలతా దేవి తదితరులు పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** క్షేత్ర స్థాయిలో పాలనను, సంక్షేమ పథకాలును ప్రజలకు నేరుగా అందించేందుకు జగనన్న సురక్ష పథకం ఎంతో ఉపయోగ పడుతుందని ఎంపిపి నలమలపు అంజమ్మ కష్ణారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని చదలవాడ ,చీర్వానుప్పలపాడు గ్రామాలో జగనన్న సురక్ష కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి అంజమ్మ మాట్లా డుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా 11రకాల సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దాసరి వరప్రసాదరావు, మేడికొండ చెన్నమ్మ, చదలవాడ ఉపసర్పంచి కోడె సుబ్బారావు, ఎఎంసి చైర్మన్ మారెళ్ళ బంగారుబాబు, లీడ్ క్యాప్ రాష్ట్రడైరెక్టరు కంచర్ల సుధాకర్ , పి.శ్రీమన్నారాయణ, సచివాలయ కన్వీనరు తోకల శ్రీను, ఎంపిటిసిలు పొద పవన్,మున్నంగి వెంకట్రావు, ఎంపిడిఒ జయమణి ,తహశీల్దారు సుజన్ కుమార్, కుమారి, మేడికొండ మురళీ పాల్గొన్నారు.

ధ్రువ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

నారాయణస్వామి హుండీ ఆదాయం రూ.1,79,464

ప్రజాశక్తి- సిఎస్‌పురంరూరల్

మండల పరిధిలోని మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయ ఆదాయం రూ. 1,79,464 వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి నర్రా నారాయణరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. దర్శనం టికెట్లు అమ్మకం ద్వారా రూ 79,290, లడ్డూ ప్రసాదం అమ్మకం ద్వారా రూ.37,750, శాశ్వత అన్నదానికి విరాళాలు రూ42,076, మహా ప్రాకారం నిర్మాణానికి విరాళాలులుగా రూ.20,348 వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. అన్నదానం నిర్వాహణకు కసీదు నారాయణ, రంగ లక్ష్మమ్మ దంపతులు రూ.10,016, మహాప్రాకార నిర్మాణానికి గుడ్లూరు మండలం, చెమిడిదేపాడు గ్రామానికి చెందిన నల్లావుల కిషోర్, శ్రీ లక్ష్మి దంపతులు రూ.10,116 విరాళం అందజేసినట్లు ఆయన తెలిపారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

బోగస్ ఓట్లను అరికట్టాలి

మాజీ ఎమ్మెల్యే కందుల

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలోని జవహార్‌నగర్ కాలనీలో వద్ద మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నివాస గృహం వద్ద టిడిపి నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ ఎన్నికల సమయం తక్కువగా ఉందన్నారు. టిడిపిలో నాయకుల వద్ద నుంచి కార్యకర్తల వరకు క్షేత్ర స్థాయిలో ప్రజలతో కలిసిపోవాలన్నారు. వైసిపి నేతలు, కార్యకర్తలు దొంగ ఓట్లు చేర్పిస్తున్నారని, వీటిపై దృష్టి సారించాలన్నారు. టిడిపికి చెందిన ఓట్లను చేర్పించాలన్నారు. రెండు రోజుల్లో బూత్ కమిటీలను పూర్తి చేయాలన్నారు. స్థానిక సమస్యలపై పనిచేయాలన్నారు. ప్రజలతో మమేకమైతే వచ్చే ఎన్నికల్లో గెలుపు మనదేనన్నారు. ప్రజలకు మరోసారి సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలను కందుల వేడుకున్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర త్వరలో మార్కాపురం నియోజక వర్గంలో త్వరలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.మస్తానయ్య, టిడిపి ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకటసత్యనారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి, తర్లుపాడు మండల అధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-పెద్దారవీడు

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రధానాచార్యులు షేక్ బాషా ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ ఫర్యు పౌండేషన్ సహకారంతో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పౌండేషన్ సభ్యురాలు భవాని మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల విద్యార్థుల అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు కెవి.నారాయణ, బి.కళ్యాణ్‌రెడ్డి, సిహెచ్.సాయిరెడ్డి, ఎం.బాబు, ప్రిన్సిపల్ బాషా, అధ్యాపకులు జి.షాలేమురాజు, సిహెచ్.శ్రీధర్, బి.గాలయ్య, వెంకటయ్య, సాలెహ పాల్గొన్నారు. **పిసిపల్లి :** మండల పరిధిలోని నేరేడుపల్లి ఎంపిపిఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థులు తరపున పిచ్చిరెడ్డి, ఎంఇఒ ఆర్.శ్రీనివాసులు నోట్ పుస్తకాలు, పలకలు, స్టేషనరీ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజనిదేవి, సిఆర్‌పి బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, గౌస్, నాగేంద్రం, పేరెంట్ కమిటీ చైర్మన్ పులి రవి, ఎస్‌కెపిఎం.గౌస్ పాల్గొన్నారు. **శింగరాయకొండ :** స్వేచ్ఛ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బింగినపల్లి పంచాయతీ పరిధిలో ఎస్‌సి కాలనీ, మండల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకాలు, వాటర్ బాటిల్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మలినేని గీతాంజలి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయిరాలు కె.రమాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, సహోపాధ్యాయుడు అంబటి బ్రహ్మయ్య, బింగినపల్లి సర్పంచి జెట్టి విజయలక్ష్మి, వసుంధర, ఉపాధ్యాయులు బీసాబత్తిన శ్రీనివాసులు, సుల్తాన్ బాషా, న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, శివకుమారి పాల్గొన్నారు.

సెమినార్‌ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి -మద్దిపాడు

వ్యవసాయ రంగం సంక్షోభం పరిష్కార మార్గాలు అనే అంశంపై ఈనెల 7న ఒంగోలులో నిర్వహిస్తున్న సెమినార్‌ను జయప్రదం చేయాలని రైతు సంఘం మండల నాయకులు సుబ్బారావు, వెంకటరామిరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో కోరారు. సెమినార్‌లో ముఖ్య వక్తలుగా అఖిలభారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కష్ణన్, ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె. నాగేశ్వరరావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కష్ణయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు పాల్గొంటారని తెలిపారు. రైతులు, కౌలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సెమినార్‌ను జయప్రదం చేయాలని వారు కోరారు.

సచివాలయాల్లో వినతి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ప్రతి రైతుకు ఎకరాకు రూ.10వేలు సాగు సాయం అందించాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో కొనకనమిట్ల, వద్దిమడుగు సచివాలయాల్లోని పంచాయతీ కార్యదర్శులకు సోమవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తరహాలలో మన రాష్ట్రంలో ఎకరాకు రూ.10వేల సాయం అందించాలన్నారు. రైతు, కౌలు రైతుల పంట రుణాలను రెండు లక్షల మేర మాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పి. వెంకటకొండయ్య, నాయకులు కె.కోటేశ్వరరావు, శిగిన వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ఓబులరెడ్డి పాల్గొన్నారు.

ఆర్‌టిసి డిఎంకు వినతి

ప్రజాశక్తి-మార్కాపురం

వివిధ రకాల కారణాలను సాకుగా చూపి ఆర్‌టిసి కార్మికులను వేధించడం సరికాదని జెఎసి నేతలు హెచ్చరించారు. ఈ మేరకు డిపో మేనేజర్ నరసింహులుకు సోమవారం వినతిపత్రాన్ని అందిం చారు. కార్మికుల పట్ల వేధింపులు ఆపకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాశయ్య, కుమార్, జనార్ధన్, వైవి.రెడ్డి, జి.శ్రీనివాసులు, గురవయ్య, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

30 రోజులలోనే..

రూ.30 లక్షలు మురుగుపాలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

అధికారుల నిర్లక్ష్య ప్రణాళిక, ముందుచూపు కొరవడిన కారణంగా పనులు జరిగిన 30 రోజులకే 30 లక్షల రూపాయలు మురుగు పాలయ్యాయి. పది కాలాల పాటు పదిలంగా ఉండాల్సిన మురుగు కాలువ కట్టలు మురుగు నీరు రాకముందే కాలువలోకి జారిపోయి వాటి పటిష్ఠతను కోల్పోయి రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. భట్టిప్రోలు బిఎం డ్రైన్ డెల్టా ప్రాంతంలో ఎంతో ప్రాధాన్యత కలిగినది. కొల్లిపర, వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండలాలకు విస్తరించి అధిక వర్షాలు పడిన సమయంలో వర్షపునీటిని ఈ డ్రైన్ నిజంపట్నం మండలంలో సముద్రంలో కలుపుతుంది. ఈ డ్రైన్ పూడికతీత ఆవశ్యకతను గుర్తించిన అధికారులు అంచనాలు రూపొందించారు. దీంతో స్థానిక శాసనసభ్యులు, మంత్రి మెరుగు నాగార్జున చొరవతో భట్టిప్రోలులో మురుగు కాలువ పైగా వెల్లటూరు ఛానల్

కాలువలోకి జారిపోతున్న కాలువ కట్ట

నీరు పారే అక్విడాట్ నుంచి పెదపులివర్రు వెళ్లే మార్గంలో వంతెన (అనగా కిమీ 33.200 నుంచి కి.మీ 36.00) వరకు పూడికతీత నిమిత్తం ప్రభుత్వం రూ.31.86 లక్షలు కేటాయించింది. ఈ మేరకు ప్రొక్లైన్‌లు వినియోగించి ఉన్న కాలువ కట్టలను కొంతమేర మట్టిని తొలగించి కాలువను విశాలంగా విస్తరింపజేశారు. అక్కడే అధికారులు పప్పులో కాలేశారని రైతులు ఆరోపిస్తున్నారు. పూర్తిగా నల్లరేగడి మట్టిగా ఉన్న ఈ కాలువ పాత కట్టలు తొలగించి లోతుగా మట్టిని తీయటం వలన కాలువ లోపల అంచులు బలహీనపడి పనులు జరిగిన కొద్దిరోజులకే కట్టలు విరిగి కాలువలోకి జారిపోతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలువలోకి నీరు రాకముందే ఈ విధంగా కట్టలు జారిపోతే.. వర్షాలు పడి వరదనీరు ఉధృతంగా పారే సమయంలో బలహీనపడ్డ కట్టలు తెగిపోయి పంటపొలాలు ముంచెత్తే ప్రమాదం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా బలంగా ఉన్న కట్టలు కాస్తా బలహీనపడ్డాయని వాపోతున్నారు. జారిపోయిన కట్టలతో పొంచి ఉన్న ప్రమాదాన్ని అరికట్టడానికి ముందుగానే తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

దళిత భూములను అన్యాక్రాంతం చేయొద్దు

ప్రజాశక్తి-వేటపాలెం: దళితుల భూములు అన్యాక్రాంతం చేయటం హేయమైన చర్య అని సిపిఎం కార్యదర్శి నలతోటి బాబురావు విమర్శించారు. సోమవారం సిపిఎం చీరాల ఏరియా కార్యదర్శి నలతోటి బాబురావు తానాకాలనీలోని బాధిత దళిత కుటుంబాలను పరామర్శించారు. 1978లో దళితులకు కేటాయించిన భూములకు సంబంధించిన రెవెన్యూ శాఖ దాఖలు చేసిన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం గండి శ్యామేల్‌కు సిపిఎం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. మండల పరిధిలోని చల్లారెడ్డి పాలెం పంచాయతీ కొత్తపాలెం గ్రామంలో నాయనపల్లి రెవెన్యూ విలేజ్ సర్వే నంబర్లు 474/2ఏ, బి, సి, 1978లోని దళితులు సాగు చేసుకునేందుకు జీవనాధారం కింద భూములు కేటాయించారని అన్నారు. ఆ భూములు కొంతమంది స్వార్థపరులు అన్యాక్రాంతంగా దక్కించుకున్నారని విమర్శించారు. అధికారులు ముడుపులకు లొంగిపోయి చట్టవిరుద్ధంగా దళితుల భూములను పెత్తందారులకు కట్టబెట్టారని ఆరోపించారు. దళితుల భూములు వారికి అప్పగించేంతవరకు సిపిఎం అండగా నిలబడి పోరాడుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. చట్ట ప్రకారం దళితుల భూములను వారికి అప్పజెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

చెరువులో నీటిని బయటకు పంపొద్దు

ప్రజాశక్తి-పంగులూరు

కొంతమంది వ్యక్తులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం గ్రామ ప్రజలందరి దాహార్తిని తీర్చే వీరగంధం వారి చెరువులో నీటిని బయటికి పంపుతున్నారని, తూర్పు కొప్పెరపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లపూడి ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు. వీరగంధం వారి చెరువులో వేసిన బోరు ద్వారా తూర్పు కొప్పెరపాడు గ్రామ ప్రజలందరూ తాగునీటిని పొందుతున్నారని చెప్పారు. గ్రామానికి చెందిన పశువులు, గొర్రెలు, మేకలు కూడా ఈ చెరువులో నీటిని తాగుతూ సేదదీరుతుంటాయని అన్నారు. అలాంటి చెరువులో కొంతమంది చేపలు పట్టుకునేందుకు, జమ్ము కోసుకునేందుకు, చెరువులో మట్టిని అమ్ముకునేందుకు, చెరువు మరమ్మతుల పేరుతో నీటిని బయటకు పంపుతున్నారని అన్నారు. ఇప్పుడున్న వాతావరణ పరిస్థితుల్లో నీటిని బయటకు పంపిస్తే గ్రామ ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడతారని, పశువులు గొర్రెలు మేకలు కూడా ఇబ్బంది పడతాయని చెప్పారు. సాగర్ కాలువ వచ్చే సమయంలో నీటిని బయటకు పంపిస్తే బాగుంటుందని ఆయన అన్నారు. ఈ విషయమై దేవదాయ శాఖ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్య తీసుకొని చెరువులోని నీటిని బయటకు పంపడం నిలిపివేయాలని, గ్రామ ప్రజలందరికీ తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఎనకపాటి అశోక్, బొడ్డు అనిల్ కుమార్, రావురి అశోక్, దేవాబట్టిన అప్పారావు, వడ్డవల్లి నాగభైరవ తదితరులు ఉన్నారు.

ఇంటింటికీ 'జగనన్న సురక్ష' సేవలు

ప్రజాశక్తి-రేపల్లె

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ అన్నారు. పట్టణంలోని 2వ, 3వ వార్డుల్లో ఏర్పాటు చేసిన జగనన్న సురక్షా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ఆశయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన చేస్తున్నారని అన్నారు. వాలంటీర్ల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి, పౌర సేవలను వారి ఇంటివద్దే అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్‌లను ఉచితంగా నమోదు చేసుకుని అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో వైసీపీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్మన్ కట్టా మంగా, కమిషనర్ విజయ సారథి, వైస్ చైర్మన్లు విశ్వనాథగుప్త, ప్రశాంత్ కుమార్, వార్డ్ కౌన్సిల ర్ చదలవాడ శ్రీనివాసరావు ప్రజలు పాల్గొన్నారు. మండలం లోని బేతపూడి రెండో సచివాలయంలో జగనన్న సురక్ష క్యాంపు జరిగింది. రేపల్లె మండలం చాట్రగడ్డ సచివాలయం లో జగనన్న సురక్ష క్యాంపు జరిగింది. 373 మంది లబ్ధిదా రులకు సర్టిఫికెట్స్ అందించారు. తహసీల్దార్ మల్లిఖార్జున రావు 540 మంది లబ్ధిదారులకు వివిధ రకాలైన సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

బాపట్ల: జగనన్న సురక్ష ప్రజాపాలనకు రక్షగా నిలుస్తోందని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. సోమవారం బాపట్ల పట్టణంలో రైలు పేట రెండో సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి కోన రఘుపతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కోన మాట్లాడుతూ పాలన ప్రజల చెంతకు

సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎంపీ మోపిదేవి వెంకటరమణ

చేర్చేందుకు జగనన్న సురక్ష కార్యక్రమానికి రూపకల్పన చేసి ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన అనేక సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష ఎంతో దోహదపడుతుందన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్న జగన్మోహన్ రెడ్డిని తిరిగి బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. జగనన్న సురక్షలో భాగంగా పలువురికి ఆదాయ, రేషన్ కార్డుల మార్పులు చేర్పుల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భానుప్రతాప్, నాయకులు ఎఱ్రయ్య, వైసిపి మండల అధ్యక్షులు కోకిరాఘవరెడ్డి, మాజీ కౌన్సిలర్ పీర్, పార్టీ నాయకులు మానం చౌదరి, షేక్ సుభాని, సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శి నాగరాజు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పురపాలక సంఘం జగనన్న సురక్ష విభాగం అధికారులు పాల్గొన్నారు.

సంతమాగులూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య తెలిపారు. సోమవారం జగనన్న సురక్ష రెండో రోజు కార్యక్రమంలో భాగంగా ఆయన సంతమాగులూరు, మక్కెనవారిపాలెం గ్రామాలలో జరిగిన కార్యక్రమాలలో పాల్గొని లబ్ధిదారులకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ, ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టి, గ్రామ వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టీ ప్రశాంతి, ఎంపీడీవో జీ లక్ష్మీదేవి, మండల ప్రత్యేక అధికారి రాజేష్, సర్పంచి జమ్ముల నాగరాజు, జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, వైసీపీ మండల కన్వీనర్ చింతా రామారావు, నాయకులు అట్లా పెద్ద వెంకటరెడ్డి, బండారు పుల్లారావు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పర్చూరు: అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశమని ఎంపిడిఓ ప్రద్యుమ్న కుమార్ అన్నారు. సోమవారం గొల్లపూడి సచివాలయం వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక కారణాల వలన సంక్షేమ పథకాలు అందని వారికి సత్వరమే పథకాలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. అమ్మఒడి, కాపునేస్తం, ఆరోగ్యశ్రీ, కౌలు రైతు గుర్తింపు పత్రాల లాంటి పదకొండు రకాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరిస్తుందని వివరించారు. నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గొల్లపూడిలో 209 మంది, చెరుకూరులో 255 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముప్పాళ్ల రాఘవ, చెరుకూరు సర్పంచ్ సుబ్బారావు, గొల్లపూడి సర్పంచ్ ఎఱ్రాకుల రామకృష్ణ, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

మండలంలోని స్థానిక ఈర్ల గంగమ్మ తల్లి దేవస్థానం వద్ద గుంటుపల్లి పంచాయతీలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన గుంటుపల్లి ఎంపీటీసీ సభ్యురాలు ధూళిపాళ్ల శ్రావణి, పున్నారావు కుమార్తె మోక్షశ్రీ పుట్టు వెంట్రుకల వేడుక సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ హాజరై చిన్నారి మోక్షశ్రీని ఆశీర్వదించారు. ఆయన వెంట మల్లీనీడి గోవిందరావు, మందలపు సుధాకర్, ధూళిపాళ్ల హనుమంతరావు, కందుల సాంబశివరావు, మాదాల సాంబశివరావు, దర్శి రామస్వామి, గోగినేని అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

సింగరకొండలో పూజలు

ప్రజాశక్తి-అద్దంకి

మండలంలోని సింగరకొండ క్షేత్రంలో కొలువై ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి వారికి సోమవారం పూర్ణిమ సందర్భంగా లక్ష తమలపాకుల పూజ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా సింగరకొండ వాస్తవ్యులు మురకొండ శ్రీనివాసరావు రాజేశ్వరి దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పూజ అనంతరం దేవస్థానం వేదపండితులు, అర్చకులు, ఉభయదాతలను భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నేడు జగనన్న సురక్ష

ప్రజాశక్తి-కొల్లూరు

మండల పరిధిలోని ఈపూరు, ఈపూరులంక గ్రామాల్లో జగనన్న సురక్ష పథకం కార్యక్రమాలు నాలుగో తేదీన ఉదయం 9 గంటలకు జరుగుతాయని ఎంపీడీవో ఐ సత్యనారాయణ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో పథకాలకు అవసరమైన సర్టిఫికెట్లను గతంలో పొందనివారిని గుర్తించి వెంటనే అందించనున్నట్లు ఆయన చెప్పారు. వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి సిహెచ్ రవిబాబు, మనోజ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తప్పా?

ప్రజాశక్తి-బాపట్ల

ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయడం తప్పా అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ప్రశ్నించారు. భట్టిప్రోలు జగనన్న కాలనీ సమస్యలపై సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన స్పందనలో జిల్లా ఎస్పి వకుల్ జిందాల్‌కు అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా సాయిబాబా విలేకరులతో మాట్లాడుతూ భట్టిప్రోలు గ్రామంలోని జగనన్న కాలనీలో అనేక సమస్యలతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆయా సమస్యలు తెలుసుకునేందుకు గత నెల 23న జగనన్న కాలనీని సందర్శించానని తెలిపారు. అక్కడ లబ్ధిదారులతో సమస్యలు తెలుసుకొనే క్రమంలో అదే రోజు అదే సమయానికి అధికార పార్టీ నాయకులు కాలనీ వాసులతో మాట్లాడుతున్న మమ్మల్ని అడ్డుకోవాలని రాష్ట్ర మంత్రి మేరుగు నాగార్జునను కాలనీకి పిలిపించి, పోటీగా ప్రదర్శన ఏర్పాటు చేశారు. కాలనీలో సమస్యలు తెలుసుకుని తిరిగి వచ్చాం. అయితే ఈ అంశంపై మంత్రి నాగార్జున విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వారికి జగనన్న కాలనీలో పనేంటని ప్రశ్నించారన్నారు. కాలనీలో తిరిగే అర్హత మాకు లేదంటూ చేసిన మంత్రి వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు సాయిబాబు తెలిపారు. ప్రజాధనంతో చేసే ఏ పనులైనా పరిశీలించే హక్కు ప్రజలకు, ప్రతిపక్షాలకు ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ఏరోజు తాను అప్పటి ప్రతిపక్షాలపై అలా మాట్లాడలేదని అన్నారు. మంత్రి నాగార్జున అనుచరులతో తనకు ప్రమాదం వాటిల్లుతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. వారి నుంచి తనకు ఎటువంటి ప్రాణహాని ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీకి అందించిన వినతిపత్రంలో సాయిబాబా పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో టిడిపి రాష్ట్ర నాయకులు సలగల రాజశేఖర్‌బాబు, గొలపల శ్రీనివాసరావు, భట్టిప్రోలు మండల టిడిపి నాయకులు ఉన్నారు.

సహకార సంఘాలలో

ప్రైవేట్ పెత్తనం తగదు

కలెక్టరేట్ వద్ద సహకార సంఘాల ఉద్యోగుల ధర్నా

ధర్నా చేస్తున్న సహకార సంఘ ఉద్యోగులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సహకార సంఘాల్లో పెట్టుబడులు పెట్టించి సంఘాలను ప్రైవేట్ వ్యక్తులు సొంత వ్యాపారంగా మార్చుటానికి ప్రభుత్వం చర్యలు ఉన్నాయని, ఇందు కోసం తీసుకొచ్చిన చట్టాన్ని వ్యతిరేకించాలని పలువురు వ్యవసాయ సహకార సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్, జెఎసి ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది .ఈ ధర్నాకి యూనియన్ జిల్లా అధ్యక్షుడు శంకర్ అధ్యక్షత వహించారు ఈ ధర్నాకు ఎపిపిటిడి స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అయ్యపరెడ్డి మద్దతుగా మాట్లాడుతూ పెరుగుతున్న ధరలను దష్టిలో పెట్టుకొని వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామాంజనేయరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు యూనియన్ గౌరవాధ్యక్షులు కాలం సుబ్బారావు, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోజ్ కుమార్, యూనియన్ నాయకులు అంజిరెడ్డి వీరబ్రహ్మం ప్రసాద్ పాల్గొన్నారు.

మాతాశిశు వైద్యశాల అభివృద్ధికి కృషి

ఎంసిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్రావు

వెంకట్రావు

ప్రజాశక్తి-ఒంగోలు

మాతా శిశు వైద్యశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంసిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్రావు తెలిపారు. ఒంగోలులోని మాతాశిశు వైద్యశాల సూపరింటెండెంట్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఎనస్థీషియా స్పెషలిస్టు, సివిల్ సర్జన్ అయిన ఆయన 1998లో సర్వీస్‌ను ప్రారంభించారు. సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సహకారంతో మాతాశిశు వైద్యశాలలో గర్భిణులకు, పిల్లలకు ఉన్నత ప్రమాణాలతో వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఏలూరివారిపాలెంలో గడపగడపకూ..

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని ఏలూరివారిపాలెంలో సోమవారం గడపగడపకూ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. తాగునీటి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకరబాబు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంటును ప్రారంభిస్తున్న బూచేపల్లి

ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టాలి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాను అధికారులు పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఆదేశించారు. జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్లో సోమవారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో ఇసుకరేవుల గుర్తింపుపై అధికారులు ప్రత్యేకదృష్టి సారించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, ఆదనపు ఎస్పీ మహేష్, జిల్లా గనులు భూగర్భశాఖ అధికారి ఆర్.రాజేష్ కుమార్, సెబ్ సూపరింటెండెంట్ నరసింహారావు, ఆర్డీవో చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

జగనన్నకు చెబుదాం అర్జీలను గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్,జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివ జ్యోతి, జిల్లా పంచాయతీ అధికారి డి.రాంబాబు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, వ్యవసాయ శాఖ జె.డి అబ్దుల్ సత్తార్,పశుసంవర్ధక శాఖ జె.డి హనుమంతరావు, మత్స్య శాఖ జె.డి సురేష్,డి.ఎస్.ఓ విలియమ్స్, డి.ఎం శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డిఆర్‌ఒకు డివైఎఫ్‌ఐ వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అర్జీ ఇస్తున్న డివైఎఫ్‌ఐ నాయకులు

ఎస్సై, కానిస్టేబుల్ రాత పరీక్ష (ప్రిలిమ్స్)లో అర్హత సాధించిన అభ్యర్థులకు తక్షణమే ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని డివైఎఫ్‌ఐ జిల్లా నాయకులు కోరారు. ఈ మేరకు స్థానిక స్పందన సమావేశ మందిరంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో డిఆర్‌ఒ ఆర్.శ్రీలతకు వారు అర్జీ ఇచ్చారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి వై..దానియేలు, వి.కార్తిక్ పాల్గొన్నారు.

డిగ్రీతో పాటు ఉద్యోగ అవకాశాలు

శ్రీహర్షిణి కళాశాల ఛైర్మన్ గోరంట్ల రవికుమార్

ఛైర్మన్ గోరంట్ల రవికుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

తమ విద్యా సంస్థల నుంచి వెళ్ళే విద్యార్థులు డిగ్రీతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీ హర్షిణి విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ పేర్కొన్నారు. శ్రీ హర్షిణి విద్యా సంస్థలు జిల్లా కేంద్రమైన ఒంగోలు, మార్టూరు, అద్దంకిలలో విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. డిగ్రీ లో ఆయా క్యాంపస్‌ల పరిధిలో సుమారు 5000 మంది విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఇంటర్మీడియట్ విద్యను 1700 మంది విద్యార్థులను విద్యను అభ్యసిస్తున్నారన్నారు. కళాశాల స్థాపించిన నాటి నుంచి ప్రతి సంవ త్సరం డిగ్రీ విద్యార్థులు యూనివర్సిటీ స్థాయి మొదటి ర్యాంకులు సాధిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా డిగ్రీ చదవుతున్న విద్యార్థులకు కంప్యూటర్ కోర్సులపై శిక్షణ ఇస్తున్నామని, ఇందుకు సంబంధించి సమగ్ర ప్రణాళికను తయారు చేసి విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు.

300 మందికి ఉద్యోగ అవకాశాలు

డిగ్రీ స్థాయిలోనే క్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహిస్తున్న ఏకైక సంస్థ శ్రీహర్షిణి అని తెలియజేశారు ఈ సంవత్సరం ఇప్పటివరకు ప్రాంగణ ఎంపికల ద్వారా వివిధ కంపెనీల్లో ఉద్యోగాలను 300 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఈ నెల 8, 9 తేదీల్లో ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలు విప్రో, టెక్ మహేంద్ర, హెచ్ సి ఎల్, అమెజాన్ వంటి కంపెనీలతో ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

సమస్యల పరిష్కారానికే ప్రత్యేక స్పందన

కలెక్టర్ దినేష్‌కుమార్

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-దరిశి

ప్రతి నియోజకవర్గంలో ప్రతి వారం స్పందన కార్యక్రమం నిర్వహించి సమస్యలు పరిష్కారం కోసం అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టరు ఎఎస్ దినేష్‌కుమార్ అన్నారు. సోమవారం అద్దంకి రోడ్‌లోని స్థానిక శ్రీనివాస పద్మావతి కళ్యాణ మండపంలో కలెక్టరు దినేష్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ అధ్యక్షతన స్పందన కార్యక్రమం మరియు నియోజకవర్గ స్థాయి అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా కలెక్టరు దినేష్‌కుమార్ మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, వీటికి అధికారులు సహకరించాలన్నారు. స్పందనలో పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి తాండవ రంగారావు ఆధ్వర్యంలో కలెక్టరుకు అర్జీ ఇచ్చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు శ్రీనివాసులు, తహాశీల్దారు వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ కుసుమ కుమారితో పాటు వివిధ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, అర్జీదారులు పాల్గొన్నారు.